క్లుప్తంగా

అవార్డు గ్రహీతకు సత్కారం


శకుంతలను సన్మానిస్తున్న నాయకులు

కడెం: సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ కమాండెబుల్ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతలను మంగళవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. గురుకుల పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌నాయక్, ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కిషన్‌నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఇందూర్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, యునిఫాం క్లాత్‌ను ఎంఈవో అశోక్‌వర్మ మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాలల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీలు సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు సరిచేశారు


పీచర సమీపంలో సరిచేసిన విద్యుత్ స్తంభం

సాక్షి ఎఫెక్ట్..

లక్ష్మణచాంద: పీచర సమీపంలోని ఒడ్డెర కాలనికి ఎదురుగా, దర్మారం కోతిదేవుడి ఆలయం వద్ద, మండల కేంద్రానికి వెళ్లే రహదారి మధ్యలో విద్యుత్ స్తంభాలు వంగి ఉండటంతో 'సాక్షి'లో రెండు రోజుల క్రితం ప్రచురితమైన ప్రత్యేక కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం వంగిన విద్యుత్ స్తంభాలు సరిచేసి అన్నదాతల ఇబ్బందులు తొలగించారు. దీంతో రైతులు ×సాక్షి×కి కృతజ్ఞతలు తెలిపారు.

కాలనీల్లో పర్యటించిన కమిషనర్


పరిశీలిస్తున్న కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఈద్గమ్, విద్యానగర్, ఆజాద్‌నగర్ కాలనీల్లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పర్యటించారు. వర్షాకాలం దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కందకాల వద్ద పిచ్చిమొక్కలు తొలగించాలని, ప్రజలు దోమల బారిన పడకుండా మందు పిచికారీ చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు.

రేణుక ఎల్లమ్మ పండుగ

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్‌లో మంగళవారం రేణుక ఎల్లమ్మ పండుగ నిర్వహించారు. గ్రామానికి చెందిన అన్ని కుటుంబాలు కలిసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వన భోజనాలు చేశారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి

లోకేశ్వరం: గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని పుస్పూర్‌లో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై చెత్తాచెదారం, మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఇంటింటికీ ఇంకుడుగుంత నిర్మించుకోవాలన్నారు. సమావేశంలో ఈవో పీఆర్డీ సోలమాన్‌రాజ్ పాల్గొన్నారు.

డీఏపీ కోసం రైతుల బారులు


పీఏసీఎస్ గోదాం వద్ద రైతుల బారులు

బాసర: ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలో వ్యవసాయ పనులు మొదలయ్యాయి. రైతులు పొలంబాట పడుతున్నారు. విత్తనాలు, ఎరువుల కోసం సొసైటీలు, దుకాణాలకు వెళ్తున్నారు. బాసర పీఏసీఎస్ గోదాంకు డీఏపీ ఎరువులు వచ్చినట్లు తెలియడంతో మంగళవారం రైతులు భారీగా తరలివచ్చారు. ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్‌లతో క్యూ కట్టారు. గంటల తరబడి నిరీక్షించారు. సోయా, పత్తి పంటలకు డీఏపీ అవసరం ఉండడంతో రైతులు ఎరువు కోసం ఇలా బారులు తీరుతున్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

- రెవెన్యూ సదస్సుల్లో ఆర్డీవోలు, తహసీల్దార్లు


తానూరు: దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో కోమల్‌రెడ్డి

తానూరు: రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. వడ్ఝురి(బి) గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాట్లాడారు. తొలిరోజు వడ్ఝురి(బి)లో 20, ఎల్వత్ గ్రామంలో 40 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లింగంమూర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్: భూ సమస్యల పరిష్కారంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి అన్నారు. మంగళవారం సింగాపూర్‌లో తహసీల్దార్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు హాజరై మాట్లాడారు. రైతులు ఎలాంటి భూసమస్యలు ఉన్నా గ్రామసభల్లో దరఖాస్తు చేసుకుంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బాదనకుర్తిలో సీనియర్ అసిస్టెంట్ సబిత ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆర్ఐలు సత్యనారాయణ, నాగేష్, నాయకులు రామకృష్ణ, కొమురేష్, షేక్ హైదర్, అలుగుల శంకర్, శ్రీనివాస్, లక్ష్మీరాజం, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని ఎడ్థూర్–పోట్‌పల్లి, రాజూర గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 61 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: రెవెన్యూ సదస్సులో తొలిరోజు 97 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సరిత పేర్కొన్నారు. మంగళవారం పార్‌పెల్లి, కనకాపూర్ గ్రామాల్లో సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. పార్‌పెల్లిలో 61, కనకాపూర్‌లో 36 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని దర్యాపూర్, నందన్ గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దార్ శ్రీకాంత్, డీటీ వాహిదొద్దీన్ తెలిపారు. దర్యాపూర్‌లో 4, నందన్‌లో 1 దరఖాస్తు వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

సారంగాపూర్: మండలంలోని కంకెట, వైకుంఠాపూర్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో తహసీల్దార్ శ్రీదేవి భూసమస్యలపై రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. కంకెటలో 34, వైకుంఠాపూర్‌లో 23 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. పరిష్కరించే వీలున్న వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కడెం: మండలంలోని సారంగాపూర్, అల్లంపల్లి గ్రామాల్లో మంగళవారం భూభారతి సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దార్ ఆర్.ప్రభాకర్ పేర్కొన్నారు. మొదటి రోజు పెండింగ్ మ్యుటేషన్, వారసత్వం, సాదాబైనామా, ఖాతా మేర్జ్, నాలా టూ అగ్రికల్చర్, తదితర సమస్యలపై 53 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ లచ్చిరాం, ఆర్ఐలు శారద, లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్‌లు కవిత, ప్రిస్కిల్లా పాల్గొన్నారు.

సోన్: మండలంలోని సంగంపేటలో తహసీల్దార్ మల్లేశ్‌రెడ్డి, కడ్తాల్‌లో నాయబ్ తహసీల్దార్ జ్యోతి భూభారతి సదస్సులు నిర్వహించారు. సంగంపేటలో 20, కడ్తాల్‌లో 35 దరఖాస్తులు వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

ముథోల్: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాంటెక్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చింతకుంటలో నిర్వహించిన సదస్సులో తహసీల్దార్ కే.శ్రీలత దరఖాస్తులు స్వీకరించారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్


విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

దస్తురాబాద్: రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించేందుకే జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ చేస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులకు జీలుగ, జనుము, వరి వంగడాలను పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో పాల్గొని రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, సహకార సంఘం చైర్మన్ రామడుగు శైలజ, ఏడీఏ సుజాత, ఏఈవోలు తిరుపతి, కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నాయకులు రమేశ్‌రావ్, సింగరి కిషన్, వెంకన్న, నరేష్‌రెడ్డి, రాజేశం, శరత్‌రెడ్డి, ఆనంద్, అంజన్న, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత బాసరగా తీర్చిదిద్దుదాం


అవగాహన కల్పిస్తున్న ఎంపీవో గంగాసింగ్

బాసర: బాసరను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుదామని ఎంపీవో గంగాసింగ్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడిన వారికి గ్రామ పంచాయతీ తరఫున ముందుగా నోటీసులు అందజేస్తున్నామన్నారు. రెండోసారి దొరికితే రూ.500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా విధిస్తామని, మూడోసారి దొరికితే దుకాణం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో ప్రసాద్గౌడ్, కారోబారి ఉమ్మయి వాసవి, ఆపరేటర్ శ్రీను, సూపర్‌వైజర్ అల్లం సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

'చౌకబారు విమర్శలు సరికాదు'


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి జీర్ణించుకోలేక బీజేపీ నాయకులు రాజకీయ ఉనికి కోసం చౌకబారు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేశ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్‌కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాకుండా చేశారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూనే స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సమావేశంలో నాయకులు అబ్దుల్ మాజిద్, చిన్నం సత్యం, అంకం రాజేందర్, మడిగెల గంగాధర్, గంగనర్సయ్య, తోట సత్యం, మదిరె సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ అధ్యాపకుడికి డాక్టరేట్


తిరుపతిని అభినందిస్తున్న ప్రొఫెసర్ గోవర్ధన్

బాసర: ఆర్జీయూకేటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.తిరుపతికి గీతం విశ్వవిద్యాలయం గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. తిరుపతి ×ఎ న్యూమరికల్ స్టడీ ఆఫ్ బౌండరీ లేయర్ ఫ్లో ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఇన్ నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ ఓవర్ ఎ స్ట్రెచింగ్ షీట్ × అనే అంశంపై గీతం యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగంలోని సహాయ ఆచార్యులు డాక్టర్ కే.గోవర్ధన్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. డాక్టర్ తిరుపతి చేసిన డాక్టోరల్ పరిశోధన ఫ్లూయిడ్ డైనమిక్స్, గణిత నమూనా రంగంలో గణనీయమైన సహకారం అందిస్తుందన్నా రు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మంగళవారం తిరుపతిని అభినందించారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్


మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి విలాస్

ఖానాపూర్: కేంద్రంలోని బీజేపీ సర్కారు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. విలాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తాపీమేస్త్రి సంఘ భవనంలో కడుకుంట్ల రవి, పిట్టల భీమేశ్ ఆధ్వర్యంలో జరిగిన మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 13 మంది కౌన్సిల్ సభ్యులతో పాటు ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జులై 6న నిర్మల్‌లో జరిగే సీపీఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి, జిల్లా కార్యవర్గ సభ్యులు భుక్య రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభల లోగో ఆవిష్కరణ


లోగో ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: నిజామాబాద్‌లో ఈనెల 21, 22 తేదీలలో నిర్వహించనున్న టీయూసీఐ రాష్ట్ర మహాసభల లోగోను జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాజన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా 44 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. రానున్న రోజుల్లో ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పనిచేసేలా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం బక్కన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామలక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాంను పరిశీలించిన 'అల్లోల'


పరిశీలిస్తున్న మాజీమంత్రి ఐకే రెడ్డి

సోన్: మండలంలోని సాకేర చెక్‌డ్యాంను మంగళవారం మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. ఇటీవల బాంబు పేలుడు ఘటనలో చెక్‌డ్యాం తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. సాగునీటి ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని తన హయాంలో చెక్‌డ్యాంను నిర్మించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దీన్ని విచక్షణలేకుండా పేలుడు పదార్థాలతో కూల్చి వేయడం బాధాకరమన్నారు.

నాణ్యమైన విత్తనాలు విత్తాలి


కుంటాల: విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏడీఏ వీణ

లోకేశ్వరం: రైతులు నాణ్యమైన విత్తనం విత్తాలని కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్త డా.రాజకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాన్ని వాడితే దిగుబడులు కనీసం 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చెర్మన్ రత్నకర్‌రావు, ఏవో గిరిరాజ్, ఏఈవోలు మౌనిక, రూచిత, భూమేశ్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన ఎంపికతోనే అధిక దిగుబడులు

కుంటాల: సాగులో రైతులు నాణ్యమైన విత్తనం ఎంపిక చేసుకుంటేనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ వీణ అన్నారు. మంగళవారం కుంటాల రైతు వేదికలో ఎంపిక చేసిన రైతులకు వరి, కందులు, పెసర విత్తనాలను పంపిణీ చేశారు. ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శా స్త్రవేత్త విజయకుమార్, ఏవో విక్రమ్, ఏఈవోలు గ ణేశ్, శ్రీనివాస్, హర్షిత, చైతన్య, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనంతో మేలు

దిలావర్‌పూర్: రైతులు నాణ్యమైన విత్తనాలను విత్తుకుంటే పంటలు ఆశాజనకంగా ఉంటాయని బన్సపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పి.వీ.రమణారెడ్డి అన్నారు. మండలంలోని బన్సపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేకూరే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు పరిశోధించి ఫలితాలను అందించిన విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తోందన్నారు. వరి, కంది, పెసర విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రుద్రూరకు చెందిన కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రాజ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ సాయన్న, వ్యవసాయాధికారి రాజశేఖర్‌రెడ్డి, ఏఈవోలు రాజేశ్వర్‌రెడ్డి, శ్రావ్య, శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రామ్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఏఈవోలు ఉమా, ప్రగతి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

ఖానాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట అశోక్ అన్నారు. మంగళవారం సత్తనపల్లి, తర్లపాడ్, మస్కాపూర్, సుర్జాపూర్, దిలావర్‌పూర్, గోసంపల్లి గ్రామాల్లో ప్రచార జాతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బూక్యా రాజునా యక్, వెన్నం అంజయ్య, ఆకుల రాజేశ్వర్, అంబటి నారాయణ, బాపు రెడ్డి, వినోద్, నా రాయణ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నిర్మల్‌చైన్‌గేట్/మామడ: మామడ మండలంలోని కప్పన్‌పల్లి గ్రామానికి చెందిన బుక రాజేశ్వర్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశాడు.

విత్తనాలు పంపిణీ

సారంగాపూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ ఆధ్వర్యంలో ఏవో వికార్ అహ్మద్ రైతులకు ఫౌండేషన్ విత్తనాలు పంపిణీ చేశారు. వీటిని సాగుచేసే విధానం, యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఏఈవో మృతి

తానూరు: బెంబర క్లస్టర్‌లో ఏఈవోగా పనిచేస్తున్న దుంగవత్ శ్రీనివాస్ (30) హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ముథోల్ ఏడీఏ వినయ్‌బాబు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్‌కు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు.

ఇంకుడు గుంతల పరిశీలన

సోన్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గతంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు, చెరువులను మంగళవారం జలశక్తి అభియాన్ నోడల్ అధికారి సతీశ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

'పది' విద్యార్థికి ప్రతిభా పురస్కారం


పురస్కారం అందుకుంటున్న రాజు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్‌లో గల బీసీ హాస్టల్‌కు చెందిన జె.రాజు పదోతరగతిలో 564 మార్కులు సాధించినందుకు మంగళవారం ప్రభుత్వం నుంచి ప్రతిభ పురస్కారం అందుకున్నాడని హాస్టల్ వార్డెన్ జాదవ్ ప్రకాష్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ అలోక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నాడని ఆయన పేర్కొన్నారు.

ఎంజేపీ ప్రిన్సిపాల్‌కు సన్మానం


రాజును సన్మానిస్తున్న సెక్రెటరీ సైదులు

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులు పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ రాజును మంగళవారం హైదరాబాద్ బేగంపేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సైదులు, జాయింట్ సెక్రెటరీ తిరుపతి అభినందించారు.

దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

బాసర: బాసర దత్త మందిరం మూడో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున శ్రీ దత్తాత్రేయకు అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం దత్తయాగం. మధ్యాహ్నం పల్లకి సేవ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

సారంగాపూర్: పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రాజేందర్, సరిత, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారులుగా గోపీకృష్ణ, ప్రేమలత, మీడియా కోఆర్డినేటర్‌గా యూ.కృష్ణ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.

బాసర సరస్వతీ ఆటో యూనియన్ కార్యవర్గం

బాసర: శ్రీ జ్ఞాన సరస్వతి ఆటో యూనియన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిల్ల రవి, వాజిద్, అధ్యక్షుడిగా గురప్ప శంకర్, ఉపాధ్యక్షుడిగా ముస్తాక్, కోశాధికారులుగా బేల్దారి నర్సయ్య, మధు, ఆఫీస్, సలహాదారులుగా ఎస్కేల ముజ్జు, లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా చాంద్‌బాయ్, చిన్న గౌడ్, కార్యదర్శులుగా లింబాద్రి, హనుమంత్ గౌడ్, అత్తర్ ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులు శంకర్‌ను శాలువాతో సత్కరించారు.

'డబుల్' ఇళ్లు కేటాయించాలని నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

నర్సాపూర్(జి): అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని మంగళవారం నిరుపేద మహిళలు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రాథోడ్ కైలాస్‌కు వినతి పత్రం అందజేశారు. నిరుపేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని లేనిపక్షంలో నిరవధిక ధర్నా చేపడుతామని హెచ్చరించారు.